తెలంగాణ రెజ్లర్‌లలో ఒలింపిక్ పతకం సత్తా..

ఒలింపిక్ పతక విజేత రవి కుమార్ దహియా

జూబ్లీహిల్స్ లోని డైమండ్ స్టోర్ లో ఒలింపిక్ పతక విజేత రవికుమార్ దహియాకు పూలబొకె అందజేస్తున్న దృశ్యం

బంజారాహిల్స్, ఏప్రిల్ 14: మరింత సాధనతో పాటు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే సత్తా తెలంగాణ రెజ్లర్‌లలో ఉందని ప్రముఖ భారత రెజ్లర్, ఒలింపిక్ పతక విజేత రవి కుమార్ దహియా అన్నారు. నగరంలో జరుగుతున్న తెలంగాణ కేసరి కుస్తీ పోటీలను తిలకించేందుకు వచ్చిన రవికుమార్ దహియా సోమవారం జూబ్లీహిల్స్ లోని డైమండ్ స్టోర్ లో సందడి చేశారు. ఇటీవల గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించిన వజ్రాభరణాన్ని రవి కుమార్ దహియా తిలకించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరపున అత్యధికంగా పతకాలు సాధిస్తున్న క్రీడాకారులు హర్యానా రాష్ట్రంలోనుంచే వస్తున్నారన్నారు . తెలంగాణ, మహారాష్ట్రలో కూడా ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నప్పటికీ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలనే కసి తక్కువగా ఉండడంతో పాటు రాష్ట్ర స్థాయిలో గెలిస్తే చాలు అనే ధోరణిలో ఉన్నారన్నారు. ఇక్కడి నుంచి కూడా అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా కసితో సాధన చేస్తే త్వరలోనే తెలంగాణ నుంచి కూడా కుస్తీలో ఒలింపిక్ పతక విజేత వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పరంగా కూడా కుస్తీకి ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

బంధువుల ఇంటికి వెళ్లి వచ్చేసరికి చోరీ..

పీర్జాదిగూడ ఏప్రిల్ 14: బంధువుల ఇంటికి వెళ్లి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఐదు తులాల బంగారు ఆభరణాలు దొంగిలించారు. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, రాజలింగం కాలనీ ఫేస్ -2 లో నివాసముంటున్న శ్రీరామ్ శివానంద్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. కాగా.. ఈనెల 12న కుటుంబ సభ్యులతో కలిసి గచ్చిబౌలిలో ఉంటున్న తన బంధువుల ఇంటికి వెళ్ళాడు. తిరిగి సోమవారం సాయంత్రం వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉన్నది. లోపలికి వెళ్లి చూసేసరికి కబోర్డులో ఉన్న సుమారు రూ. 4 లక్షల విలువైన బంగారు వస్తువులు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-330722

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-329239

★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్.
NT-330718

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296.
NT-336465

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: కాశీ యాత్ర: 2 జూన్, 10 క్షే, Ac స్లీపర్ బస్ రూ. 20,000/-; రామేశ్వరం యాత్ర: 16 జూన్, 20 క్షే, 13 రో, Ac స్లీపర్ బస్ రూ. 18,500/- @ 9676637578.
NT-329241

PLOT FOR SALE

★టూరిజం హబ్! యాదాద్రి జిల్లా, ఆలేరు, కొలనుపాకలో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరలకే కలవు. EMI Option కూడ కలదు. 9550909151.
NT-331084

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877.
NT-330671

★*గజం: 2,499/- రూ.కే విజయవాడ హైవే* నార్కట్‌పల్లి దగ్గర అద్భుతమైన ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో 1210 గజాల ప్లాట్లు కలవు. సంప్ర: 6300892319.
NT-336413

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10, బండరావిరాల (తారామతిపేట్) 100 Ft. Road Facingలో Premium Villa Plots, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్స్. 8464919899.
NT-336402

LOST OF DOCUMENT

I, JP DEVELOPERS represented by its partners Sri. N.V.L Narasimha Reddy S/o. Late Naini Vasudeva Reddy Resident of House No. 1-59/14, Village Puppal Guda, Mandal Gandipet, Ranga Reddy District. Pin-500089. Misplaced The Original Sale deed document While my House Shifting At Puppalaguda, Document No. 902/2014 Registered At SRO VIKARABAD. in this regard, I request the kind officer to consider my request petition and issue me the missing/ lost certificate, If anyone found please Contact:
9640240885

WANTED

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602.
NT-330861

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, డోర్ 2 డోర్ యువతీ/యువకులు. జీతం: 25 వేలు. ఫోన్: 7670867600.
NT-325301

CHANGE OF NAME

★I, SHWETA CHIRAG BHIMANI, W/o. Swapan Rajeshbhai Patel, R/o. Penthouse in H.No. 5-120/12, Marutinagar Rd. 1, Puppalaguda, Cyberabad, Rangareddy-500 089, Telangana, have Changed My Name to SHWETA SWAPAN PATEL for all purposes.
NT-13859

★I, GILL ARSHDEEP SANTOK SINGH, S/o. Santok Singh Gill, R/o. Flat 101, B-Block, Mahaveer Palm Grove, Prakash Nagar, Begumpet, Hyderabad-500 016, have Changed My Name to GILL ARSHDEEP SINGH.
NT-42481

★KARUKKAYALA RUHIKA, D/o. Karukkayala Venkatesh, H.No. 10-104/10/A, Road No. 03, Sri Krishna Nagar Colony, Peerzadiguda, Medipally, Malkajgiri District. Changing My Name as KARUKKAYALA VEDASRI for all future purposes.
NT-Jella

★I, NETHI LAKSHMI PAVANI JYOTHI, W/o. Dontharaju Venkata Ramesh, R/o. Flat No. 206, Sri Sai Homes, Madhavpuri Hills, Road No. 5, PJR Enclave, Chandanagar, Serilingampally (M), Hyderabad, T.G. In My Spouse Passport My Name is wrongly printed. My correct Name is NETHI LAKSHMI PAVANI JYOTHI, it is for all Records.
NT-329250

LOST

★I, PERIKA PRABHUDAS, S/o. Prika Buchaiah, R/o. 8-2-293/F/4, Indira Nagar, Jubilee Hills, Hyderabad-33, Telangana, have Lost My Passport No: K0722086, while travelling from Banjara Hills to Jubilee Hills. If found, 9440829447.
NT-00335

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంప్రదించిన పక్షాన... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 40-5-B/2, 1-7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34 Cell: 9848077857

బంజారాహిల్స్ : 9182777805 | ఉప్పల్, తార్నాక : 9182777209 | జీడిమెట్ల, పేరేడ్‌పల్లి : 9182777126
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777808 | B.N.రెడ్డి నగర్, పంజాగుట్ట : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

డాక్టర్ అంబేద్కర్‌కు ఘన నివాళి..

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు, అడ్మిన్ డీసీపీ ఇందిరా, తదితరులు

– సిటీబ్యూరో, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ)

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం కొండాపూర్ లోని 8వ పోలీస్ బెటాలియన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ రామకృష్ణ , తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

– కొండాపూర్, ఏప్రిల్ 14

గంజాయి దందాకు శివారు ప్రాంతాలే అడ్డాలు..!

అక్కడ నిఘా తక్కువనే .. ముఠాలు ఫోకస్ సరఫరాకు యువత, కార్మికులే టార్గెట్.. పట్టుబడేది కొంతే.. పట్టుబడంది మరెంతో..

సిటీబ్యూరో, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): శివారు ప్రాంతాలే లక్ష్యంగా గంజాయి స్మగ్లింగ్ ముఠాలు తమ దందాను కొనసాగిస్తున్నాయి. సరఫరాకు యువతను, కార్మికులను వినియోగించుకుంటున్నారు. ఇక్కడ పోలీసుల నిఘా తక్కువ ఉంటుందనే అక్కడి నుంచి దందాను నడిపిస్తున్నారు. ముఖ్యంగా ఏపీ, ఒడిశా రాష్ట్రాల నుంచి గంజాయిని రవాణా చేస్తున్న కొందరు మారుమూల ప్రాంతాలను అడ్డాలుగా చేసుకుంటున్నారు. మరికొన్ని ముఠాలు శివారుల మీదుగా మహారాష్ట్ర, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్నాయి. అయితే పోలీసుల నిఘాకు పట్టుబడుతున్నవి కొంతే అని తెలుస్తోంది.. పట్టుబడని గంజాయి, హషీష్ ఆయిల్ , ఇతర డ్రగ్స్ చాలానే ఉంటుండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గంజాయి రవాణాను ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్న సందర్భంగా పోలీసులకు పట్టుబడిన ముఠాలను విచారిస్తే... అప్పటికే రెండు మూడుసార్లు ఇదే రూట్‌లో గంజాయిని సరఫరా చేశామంటూ వెల్లడించిన ఘటనలున్నాయి. పోలీసుల నిఘాతో అప్పుడప్పుడు గంజాయి ముఠాలు పట్టుబడుతున్నాయి. నిఘాకు దొరకకుండా గంజాయి వ్యాపారం చేసే ముఠాలు కూడా ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఔటర్ రింగ్‌రోడ్డుకు అవతల అయితే పోలీసుల నిఘా తక్కువగా ఉంటుందనే భావనతో గంజాయి ముఠాలు అక్కడి నుంచే దందా నడిపిస్తున్నాయని సమాచారం. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల పోలీసుల నిఘా ఉండడంతో పట్టుబడుతామనే భావన స్మగ్లర్లలో ఉంటుంది. అందుకే శివారు ప్రాంతాలను తమ అడ్డాలుగా చేసుకుంటూ.. యువతను, కార్మికులను గంజాయి రవాణాకు వినియోగించుకుంటున్నారని సమాచారం.

శివార్ల ప్రాంతాల్లోనే..

ఇటీవల మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు.. భువనగిరి పోలీసులతో కలిసి 4 కిలోల హషీష్ ఆయిల్‌ను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా హైదరాబాద్‌తో పాటు పరిసరాల్లో గంజాయిని విక్రయించేందుకు ఏపీ, నర్సీపట్నంకు చెందిన పేట్ల శేఖర్, అతని స్నేహితుడు అన్మిరెడ్డిలు గంజా దుర్గా అనే ప్రధాన డ్రగ్ విక్రేత వద్ద నుంచి హషీష్ ఆయిల్ తీసుకొని హైదరాబాద్‌కు బయలుదేరి, భువనగిరిలో పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ ముఠా ప్రధానంగా శివార్లలోనే విక్రయించేందుకు సిద్ధమయ్యారు. అన్మిరెడ్డి వృత్తిరీత్యా లారీ డ్రైవర్ కావడంతో పాటు శివారు ప్రాంతాలపై అవగాహన ఉంది. దీంతో ఇంజినీరింగ్, ఇతర పీజీ కాలేజీలు ఎక్కువగా ఉన్న చోట, ఆ పరిసర ప్రాంతాల్లో యువత కూడా ఎక్కువగానే ఉంటుంది, దీంతో పాటు ఎక్కువగా కార్మికులు ఉన్న చోట కూడా గిరాకీ ఉండే అవకాశాలుంటాయని భావించిన ఈ ముఠా.. శివారు ప్రాంతాలను ఎంచుకొని ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. కొత్తగా వచ్చే ముఠాలు మొదట శివారు ప్రాంతాల్లో ఒకటి రెండు సార్లు డెలివరీ చేసిన తరువాత.. సిటీలోకి ఎంట్రీ అవుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి గంజాయిని సరఫరా చేస్తుంటారు.

రాష్ట్రాలు దాటేస్తుంటాయి..

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు గంజాయి తెచ్చి ఇచ్చే బాధ్యతను కొన్ని ముఠాలకు అక్కడి డ్రగ్ విక్రయ ముఠాలు అప్పగిస్తుంటాయి. దీంతో ఆయా రాష్ట్రాల నుంచి డ్రగ్స్‌ను అక్రమ రవాణా చేసేందుకు ఈ ముఠాలు రంగంలోకి దిగుతుంటాయి. ఏపీ, ఒడిశాలలో గంజాయి విక్రేతలతో మాట్లాడి గంజాయి, హషీష్ ఆయిల్‌ను రవాణా చేస్తుంటాయి. పోలీసుల నిఘా నుంచి తప్పించుకోవడం కోసం కొందరు లారీలు, వ్యాన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుండగా, మరికొందరు గంజాయి ఉండే వాహనానికి ముందు, వెనుక పైలెట్‌లా వ్యవహరిస్తుంటారు. మరి కొందరు మరో అడుగు ముందుకేసి ఎవరి ప్రమేయం లేకుండా సోలోగా వాహనాన్ని నడుపుతూ అనుకున్న చోటకు గంజాయిని చేర్చేందుకు ప్రయత్నించిన ఒకరు ఇటీవల మహేశ్వరం ఎస్ఓటీ పోలీసులకు 300 కిలోల గంజాయితో పట్టుబడ్డాడు. పట్టుబడ్డ నిందితుడు అహ్మద్ గులాబ్ షేక్ గతంలోను రెండు సార్లు 450 కిలోల గంజాయి రవాణా చేసి సక్సెస్ అయ్యాడు. మూడో సారి పోలీసులకు పట్టుబడ్డాడు. ఇలా పోలీసుల కండ్లుగప్పి గంజాయి రవాణా జరుగుతున్నది ఎక్కువగానే ఉంటుందని సమాచారం.

రౌడీ షీటర్ దారుణ హత్య

చార్మినా,చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 14: పాత కక్షల నేపథ్యంలో ఓ రౌడీ షీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..ఫలక్‌నుమ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే మొహమ్మద్ మసియుద్దీన్ రౌడీ షీటర్. ఇతనిపై హత్యతోపాటు హత్యాయత్నాల కేసులు ఉన్నాయి. కాగా.. సోమవారం తెల్లవారు జామున మసియుద్దీన్.. రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్నేహితులను కలిసేందుకు వచ్చాడు. అదే సమయంలో ప్రత్యర్థులు అతనిపై కత్తులతో దాడి కి పాల్పడ్డారు. తీవ్రగాయాలతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. అలాగే.. సమాచారం అందుకున్న సౌత్ జోన్ డీసీపీ స్నేహా మెహ్రా హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించి.. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

కాల్ చేసుకుంటామంటూ ఫోన్ తీసుకుని పరార్..

బంజారాహిల్స్,ఏప్రిల్ 14: డ్యూటీ ముగించుకుని రోడ్డుమీద నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తివద్ద నుంచి అర్జెంట్‌గా కాల్ చేసుకుంటామంటూ నమ్మించి.. అతని నుంచి ఫోన్ తీసుకుని ఉడాయించారు. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నేపాల్‌కు చెందిన నరేశ్ రసాలీ (52) ఇందిరానగర్‌లో నివాసం ఉంటూ జూబ్లీహిల్స్ రోడ్ నం. 9లోని ఓ భవనంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున 5గంటల ప్రాంతంలో డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో వెంకటగిరి సమీపంలోకి రాగానే ఇద్దరు ఆగంతకులు స్కూటీ మీద వచ్చి అతనికి అడ్డుగా వచ్చారు. తమ ఫోన్‌లో చార్జింగ్ అయిపోయింది, అర్జెంట్‌గా ఓ కాల్ చేసుకుంటామంటూ అతని నుంచి ఫోన్ తీసుకున్నారు. డయల్ చేస్తున్నట్లు నటించి ముందుకు వెళ్తేందుకు యత్నించగా నరేశ్ వారిని పట్టుకునే యత్నం చేశాడు. వారు స్కూటీని ఆపకుండా ముందుకు వెళ్లడంతో నరేశ్ అదుపుతప్పి కింద పడిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేపట్టారు.

క్రషర్ మిషన్‌లో పడి వ్యక్తి మృతి

మేడ్చల్, ఏప్రిల్ 14 : ప్రమాదవశాత్తు క్రషర్ మిషన్‌లో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాలు ప్రకారం.. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో ఉన్న రోబో సిలికాన్ క్రషర్ మిషన్‌లో మధ్యప్రదేశ్ కు చెందిన మనీష్‌సింగ్ (27) ప్లాంట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున మనీష్‌సింగ్ ప్రమాదవశాత్తు క్రషర్ మిషన్‌లో పడి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

పార్క్ హయత్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం

బంజారాహిల్స్, ఏప్రిల్ 14: బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో స్వల్ప అగ్నిప్రమాదం చోటు చేసుకున్నది. సోమవారం ఉదయం పదిన్నర ప్రాంతంలో హోటల్‌లోని మొదటి ఫ్లోర్‌లో జిమ్‌ను ఆనుకుని ఉన్న స్టీమ్ గదిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలు రావడంతో అప్రమత్తమైన సిబ్బంది ఫైర్ సేఫ్టీ పరికరాలతో మంటలను కొంత మేరకు అదుపులోకి తీసుకురాగా.. జూబ్లీహిల్స్ ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా ఆర్పారు. కాగా.. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లోని ఐదో అంతస్తులో సన్ రైజర్ జట్టు క్రికెటర్లు ఉండడంతో ఆందోళన నెలకొంది. అయితే క్షణాల్లోనే మంటలు అదుపులోకివచ్చి సాధారణ పరిస్థితి నెలకొంది.

సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య

వెంగళరావునగర్, ఏప్రిల్ 14: ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...నాగ్‌పూర్‌కు చెందిన యువతి, రుడాల్ఫ్ ఆంటోని(31) లు 2022 లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఉద్యోగ రీత్యా 2023లో హైదరాబాద్‌కు వచ్చి అమీర్‌పేట డీకే రోడ్డులో నివాసం ఉంటున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో భార్య కూడా ఉద్యోగం చేస్తే బాగుంటుందని భావించాడు. ఈ క్రమంలో భార్యకు ఉద్యోగం ఇప్పిస్తానని ఆల్వాల్‌లో ఉండే స్నేహితుడు ..ఆంటోనీ నుంచి రూ.4.50 లక్షలు వసూలు చేశాడు. కాలం గడుస్తున్నా ఉద్యోగం రాకపోవడంతో తన డబ్బు తిరిగి ఇచ్చేయాలని ఆదివారం రాత్రి ఆల్వాల్ లో ఉండే స్నేహితుడి ఇంటికి వెళ్లి గొడవ పడినట్లు సమాచారం. కష్టపడి కూడబెట్టిన డబ్బు స్నేహితుడు మోసం చేసి కాజేశాడని దిగులు చెందేవాడు. ఆదివారం రాత్రి 10.30 ప్రాంతంలో ఇంటికి తిరిగి వచ్చి గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎంతసేపటికీ తలుపులు తీయకపోవడంతో భార్య .. స్నేహితుల సాయంతో తలుపులు పగులగొట్టి చూడగా అప్పటికే ఆంటోని వేలాడుతూ కనిపించాడు.. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వెస్ట్ శ్రీనివాసనగర్ లో వ్యక్తి ..

వెంగళరావునగర్, ఏప్రిల్ 14 : ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. వెస్ట్ శ్రీనివాసనగర్‌లో నివాసం ఉంటున్న కె.సునీల్(45) ఓ హోటల్‌లో మేనేజర్‌గా పని చేసేవాడు. అతని భార్య ప్రభుత్వ దవాఖానలో నర్సుగా పనిచేస్తుంది. ఇటీవల ఖమ్మంకు బదిలీ కావడంతో ఆమె.. ఇద్దరు పిల్లలను తీసుకుని అక్కడికి వెళ్లింది, అయితే ఆదివారం భర్తకు ఎన్ని సార్లు ఫోన్ చేసినా సమాధానం రాకపోవడంతో భర్త స్నేహితుడు సురేశ్‌కు ఫోన్ చేసి చెప్పింది. వెంటనే అతను వెళ్లి చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతూ సునీల్ కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెండ్లి పేరుతో పరిచయం.. గిఫ్ట్ పేరుతో చీటింగ్

మళ్లీ పెరుగుతున్న మ్యాట్రిమోని మోసాలు..

సిటీబ్యూరో, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): మ్యాట్రిమోనీ పేరుతో సైబర్‌నేరగాళ్ల మోసాలు తిరిగి పెరుగుతున్నాయి. ఈ తరహా మోసాలు కొన్నాళ్లుగా స్తబ్దుగా ఉండి.. ఇటీవల ఎక్కువవుతున్నాయి. మ్యాట్రిమోనీ మోసాలపై గతంలో పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో తగ్గుముఖం పడుతూ ఆగిపోయే స్థితికి వచ్చాయి. అయితే తిరిగి ఈ తరహా నేరాలు పెరగడం ప్రారంభమయ్యాయి. అమెరికాలో ఉద్యోగం చేస్తున్నామంటూ మ్యాట్రిమోనీ సైట్ నుంచి పరిచయం కావడం, ఆ తరువాత కొన్నాళ్లు వాట్సాప్ కాల్స్‌లో మాట్లాడుకుంటూ, ఇండియాకు వస్తున్నాను.. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పౌండ్స్, డాలర్లతో వస్తుంటే కస్టమ్స్ పట్టుకున్నారని ఒకరు.. నీ కోసం ఇక్కడ దాచిపెట్టిన సంపద అంతా అక్కడికి పంపించేస్తున్నానని, ఆ సంపద ఎయిర్‌పోర్టులో కస్టమ్స్‌కు పట్టుబడడంతో దానికి డబ్బులు ఇవ్వాలంటూ అందినకాడికి దోచుకోవడం.. ఇలా రక రకాలుగా మాటలు చెబుతూ సైబర్‌నేరగాళ్లు లూటీ చేస్తున్నారు. ఎక్కువగా ఇలాంటి మోసాలు నైజీరియన్ సైబర్ ఛీటర్స్ చేస్తుంటారు. చాలా కేసుల్లో నిందితులు పట్టుబడడం, ప్రజల్లో అవగాహన పెరగడంతో కొన్నాళ్లు ఈ నేరగాళ్లు స్తబ్దుగా ఉన్నారు. అయితే ఇటీవల తిరిగి ఈ మోసాలు చేస్తూ దోచేస్తున్నారు. ఇటీవల రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి కేసులు రెండు నమోదయ్యాయి, ఆయా కేసుల వివరాలు ఇలా ఉన్నాయి..

- ప్రైవేట్ ఉద్యోగం చేసే 42 ఏండ్ల మహిళకు షాదీ.కామ్‌లో ఎన్ఆర్ఐ పేరుతో అరుణ్‌కుమార్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. ఇద్దరు కొన్నాళ్లు మాట్లాడుకున్నారు. అరుణ్‌కుమార్ తనకు 8 ఏండ్ల కూతురుందని, తనతో కలిసి ఇండియాకు వస్తుండగా ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారంటూ చెప్పాడు. తన వద్ద 56,000 పౌండ్లు ఉన్నాయని, ఇవి పరిమితికి మించి ఉన్నాయంటూ బ్లాక్ చేశారు, రూ. 5.46 లక్షలు ఐటీ చార్జీలు కడితే వదిలేస్తామంటున్నారంటూ నమ్మించాడు. బాధితురాలు నమ్మి డబ్బు చెల్లించింది, ఇంకా డబ్బు కావాలంటూ అడగడంతో ఇదంతా మోసమని గుర్తించిన బాధితురాలు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.
- ప్రైవేట్ ఉద్యోగం చేసే ఒక మహిళకు డైవర్స్ మ్యాట్రిమోనీ నుంచి అమెరికాలోని న్యూయార్క్ నుంచి రాకేశ్ శర్మ పేరుతో వాట్సాప్‌లో పేరు వచ్చింది. పెండ్లికి సంబంధించిన విషయం మాట్లాడారు. తాను అమెరికాలో న్యూరో సర్జన్ అంటూ నమ్మించాడు. ఇద్దరు పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆ తరువాత తాను ఇండియాకు వస్తున్నానంటూ నమ్మించిన సైబర్‌క్రిమినల్... రూట్స్, ట్రావెలింగ్‌కు సంబంధించిన బుకింగ్స్‌కు కావాల్సిన ఖర్చులంటూ కొంత డబ్బు వసూలు చేశాడు. ఆ తరువాత నేను ఇండియాకు రావడం లేదు కానీ, ఇక్కడ సంపాదించిన సొమ్ము అక్కడకు పంపిస్తున్నాను, అందులో డాలర్లు, బంగారు, వజ్రాభరణాలుంటాయంటూ నమ్మించాడు. మరుసటి రోజు అమెరికా నుంచి ఇండియాకు కోట్ల రూపాయల విలువైన వస్తువులు వచ్చి అక్కడ ఎయిర్‌పోర్టులో ఆగిపోయాయి, వాటికి కస్టమ్స్ డ్యూటీ చెల్లించి క్లియర్ చేసుకోవాలంటూ రాకేశ్ శర్మ బాధితురాలికి చెప్పడంతో ఆమె ఆ క్లియరెన్స్ కోసం భారీగా డబ్బు పంపించింది. ఇలా సైబర్‌నేరగాళ్ల చేతికి చిక్కి రూ. 23.62 లక్షలు పోగొట్టుకుంది. ఇంకా డబ్బు కావాలని అడుగుతుండడంతో ఇదంతా మోసమని గుర్తించిన బాధితురాలు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మైనర్లు వినడంలేదు..!

- **ర్యాష్ డ్రైవింగ్‌తో పెరుగుతున్న కేసులు**
- **మూడున్నరనెలల్లోనే 781 నమోదు**
- **మైనర్ల ముందే పేరెంట్స్‌కు కౌన్సెలింగ్..**

సిటీబ్యూరో, ఏప్రిల్14(నమస్తే తెలంగాణ): డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన మైనర్ల ముందే వారి పేరెంట్స్‌కు కౌన్సెలింగ్ ఇస